క్లుప్తంగా

శేషవాహనంపై ఊరేగిన ఆదికేశవస్వామి


శేషవాహనంపై ఊరేగుతున్న ఆదికేశవస్వామి

నరసాపురం: పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ ఆదికేశవ ఎంబేరుమానార్ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత ఆదికేశవస్వామి వారిని శేషవాహనంపై తిరువీధుల్లో ఊరేగించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉదయం ఆలయ స్థానాచార్యులు కిడాంబి వెంకటార్యులు, ప్రధానార్చకులు పెద్దింటి మోహన రామాచార్యులు పర్యవేక్షణలో స్వామివార్ల అలంకరణ, తిరుమంజనం కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పుప్పాల వెంకటకృష్ణారావు, ఈఓ ఆర్‌వీవీఎస్ రామచంద్రరావులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గాంధీబాబు

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా జడ్డు గాంధీబాబును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో ఉపాధ్యక్షుడిగా పెన్మెత్స సత్యనారాయణరాజు (సతీష్), కార్యదర్శి వేగేశ్న రామచంద్రరాజు (రాంబాబు), సహాయ కార్యదర్శులు మామిడి వెంకట శ్రీరంగ రాజేష్, దేవరపు అజయ్ కుమార్, కోశాధికారి అద్దేపల్లి రామచంద్రరావు (చందు)లను ఎన్నుకున్నట్టు గౌరవ అధ్యక్షుడు ఆకెన బ్రహ్మయ్య తెలిపారు.

అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు

వీరవాసరం: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ప్రాంగణాల్లో సోమవారం గ్రామసభలు నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సంవత్సర ప్రారంభంలోని మొట్టమొదటి గ్రామసభ ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. గ్రామ సభల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిమాపక స్మారక దినోత్సవం ప్రారంభం


అగ్నిమాపక స్మారక దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు

భీమవరం: ముంబై ఓడరేవులోని మందుగుండు సామానుతో ఉన్న నౌకలో సంభవించిన అగ్ని ప్రమాదాన్ని నివారించే క్రమంలో అశువులు బాసిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి ఏప్రిల్ 14న అగ్నిమాపక స్మారక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపకాధికారి బి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం భీమవరం అగ్నిమాపక కేంద్రం వద్ద అగ్నిమాపక దినోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ నెల 20వ తేదీ వరకు పట్టణంలోని పలు ముఖ్యమైన ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్నిమాపకాధికారి సీహెచ్ సూర్య ప్రకాశరావు, చెరుకువాడ రంగసాయి, పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం


మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న క్లబ్ ప్రతినిధులు

భీమవరం: వాసవీ జాగృతి వీజేఎఫ్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా జువ్వలపాలెం రోడ్‌లోని అష్టలక్ష్మి ఆలయం ఎదురుగా వాసవీ జాగృతి క్లబ్, ఆదిత్య డిగ్రీ కళాశాల సంయుక్తంగా ఏర్పాటు చేసిన వేసవి మజ్జిగ చలివేంద్రాన్ని క్లబ్ జోన్ చైర్మన్ ఉప్పల నర్సింహమూర్తి, నాగలక్ష్మి దంపతులు ప్రారంభించారు. అనంతరం ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు బియ్యం, గోశాలలో గోవులకు దాణా పంపిణీ, గాలి రామయ్య మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో విద్యార్థులకు స్టీల్ కంచాలు, స్పోర్ట్స్ కిట్లు వంటివి పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్రిపాటి శ్రీను, సబ్బిశెట్టి గణేష్, కోశాధికారి సంక గోపాలం, నాగ సూరీ మురళి, సమయమంతుల నాని, నూలి ప్రసాద్, మండ వెంకయ్య, వేముల శేఖర్, ఎ.కుటుంబరావు పాల్గొన్నారు.

గూడెం రైల్వే స్టేషన్‌లో..

తాడేపల్లిగూడెం (టీఓసీ): వేసవిలో రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకులు సౌకర్యార్థం సోమవారం స్థానిక రైల్వే స్టేషన్లో రెండో నెంబర్ ప్లాట్ ఫారంపై తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్, లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. క్లబ్ మాజీ అధ్యక్షుడు మదన్ మోహన్ అగర్వాల్ సహకారం అందజేశారు. ఈతకోట తాతాజీ, రవి అగర్వాల్‌లు మాట్లాడారు.

ఆదర్శనీయుడు అంబేడ్కర్

ఘనంగా జయంతి కార్యక్రమాలు

పాలకొల్లు సెంట్రల్: భారత రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అన్నివర్గాల వారికీ ఆదర్శనీయుడని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) అన్నారు. అంబేడ్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం వైఎస్సార్ సీపీ స్థానిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి గోపి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన అంబేడ్కర్ అడుగుజాడల్లో ప్రతి పౌరుడూ నడుచుకోవాని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కండవల్లి వాసు, జోగి వెంకటేశ్వరరావు, కోరాడ శ్రీనివాసు, కర్రా జయసరిత, జోగాడ ఉమామహేశ్వరరావు, మామిడిశెట్టి చిట్టిబాబు, మడిగి విక్రమ్, వినుకొండ రవి, పెంటపాడు నూకరాజు, మల్లుల బుజ్జి, గుడాల సురేష్, గంధం సత్యకీర్తి, కుక్కల బాలచందర్, సిర్రా నాగరాజు, గుడాల సత్యనారాయణ, మామూరు ఆంజనేయులు, దేవ రాజేష్, వి.ఆనందరాజు, వీరా మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

● పూలపల్లి పెదపేట వద్ద వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు కుంచిలపల్లి విన్స్‌టన్‌బాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దాసరి నాని, ఉనికెల శ్రీనివాస్, చంద్రశేఖర్, వేంద్ర నాగులు, అన్నవరపు వెంకట రమణ పాల్గొన్నారు. బెత్లహంపేట యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేటలోని ఇంటర్మీడియట్‌లో 900 పైగా మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులను సన్మానించారు. శీలు వసంతరావు, కె.జాను, ఆర్‌సీ మదు, సిలువ రాజు, రేణుబాబు, రాజేష్ కన్నా, వాసు తదితరులు పాల్గొన్నారు.

పోడూరు మండలంలో..

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రావిపాడులో పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రా జయసరిత పాల్గొని వృద్ధులకు చీరలు, స్వీట్లు అందజేశారు. దేవ రాజేష్, బుంగా జయరాజు తదితరులు పాల్గొన్నారు. జిన్నూరు పెదపేటలో గ్రామ సర్పంచ్ జమ్ము బేబి మహలక్ష్మి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీటీడీసీ బాబు, జై భీమ్ సేవా సమితి సభ్యులు ఎంపీ రాజశేఖర్, శ్యామమూర్తి, గోగులమండ విజయాదేవి, కాతం రామదాసు, మేడిద నిర్మాలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

●పట్టణంలోని సీపీఎం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు జవ్వాది శ్రీనివాస్, చల్లా సోమేశ్వరరావు, తిరుమాని శ్రీనివాస్, యాకల రాము, జి.సత్యనారాయణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

గాంధీబొమ్మల సెంటర్‌లో..

అంబేడ్కర్ విగ్రహానికి జనసేన ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. బోణం చినబాబు, తులా రామలింగేశ్వరరావు, శిడగం సూరి, పినిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పీపీ రావు మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. పట్టణ నాయకులు జక్కంపూడి కుమార్, కొల్లి ప్రసాద్, కొణిజేటి గుప్త తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యడ్ల శివాజీ, బోణం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

●ఏఎస్ఎన్ఎం డిగ్రీ, డీఎన్నార్ మహిళా డిగ్రీ, చాంబర్స్ కళాశాలల్లో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. జీవీఎస్‌వీఆర్ఎం ప్రాథమిక పాఠశాలలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీప్రసాద్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ సిద్ధాంతాలను ఆచరిద్దాం

యలమంచిలి: అంబేడ్కర్ సిద్ధాంతాలను ఆచరించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు అన్నారు. కాజ తూర్పు సర్పంచ్ పాలంకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాజ తూర్పు బైపాస్ రోడ్డులో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరాజు మాట్లాడుతూ అంబేడ్కర్ జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు జవదాల సువర్ణరాజు పాల్గొన్నారు.

●విద్యతోనే గుర్తింపు లభిస్తుందని నిరూపించిన అంబేడ్కర్ ఆదర్శనీయుడని భీమవరం డివిజన్ జీఎస్‌టీ ఆఫీసర్ నేతల గంగాధరరావు అన్నారు. కొంతేరు లేత మామిడితోటలో దళిత సంఘాల నాయకులతో కలిసి ఆయన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంబొట్లపాలెం గ్రామంలో సర్పంచ్ అనిశెట్టి మల్లిక, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మంద హరికుమార్, నేరేడుమిల్లి గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకుడు జల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి, అన్న సమారాధనలు ఏర్పాటుచేశారు.

అంబేడ్కర్ అందరివాడు

పెనుగొండ: ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరివాడని కొడమంచిలిలో ఆచంట ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకర ఇందిరా సీతారామ్ కొనియాడారు. అంబేడ్కర్ జయంతిని ఆచంట, పెనుగొండ మండలాల్లో ఘనంగా నిర్వహించారు. పెనుగొండ మండలం పెనుగొండలో పంచాయతీ పార్కువద్ద, దక్షిణ పేట, ఎంపీడీఓ, తహసీల్దారు కార్యాలయాల వద్ద, వడలి, చినమల్లం, ములపర్రు, తామరాడల్లో వేడుకలు నిర్వహించారు. సిద్ధాంతం, పెనుగొండలో భారీ ఊరేగింపులు నిర్వహించారు. ఆచంటలో జెడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, సర్పంచ్‌లు సుంకర సీతారామ్, కోట సరోజనీ వెంకటేశ్వరరావు, జక్కంశెట్టి చంటి, జక్కంశెట్టి శ్రీరాములు పాల్గొన్నారు. పెనుగొండలో వైస్ ఎంపీపీలు పాలపర్తి సుబ్రహ్మణ్యం, తోలేటి శ్రీను, సర్పంచ్‌లు నక్కా శ్యామలా సోనీ శాస్త్రి, కాసాని విజయలక్ష్మీ పెద్దిరాజు, చింతపల్లి గనిరాజు (చంటి), నాయకులు పితాని వెంకట్, బడేటి బ్రహ్మాజీ, కేతా సత్తిబాబులు పాల్గొన్నారు.


పాలకొల్లు సెంట్రల్: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గోపి ఆధ్వర్యంలో నివాళి


పాలకొల్లు సెంట్రల్: నల్లి రాజేష్ ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళి


పాలకొల్లు సెంట్రల్: అంబేడ్కర్‌కు పూలమాల వేస్తున్న వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు విన్‌స్టన్‌బాబు


యలమంచిలి : కాజ తూర్పులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేత బుచ్చిరాజు, సర్పంచ్ శ్రీనివాసరావు


యలమంచిలి : కొంతేరు లేతమామిడితోటలో పాల్గొన్న జీఎస్‌టీ ఆఫీసర్ నేతల గంగాధరరావు, సంఘ నాయకులు


యలమంచిలి : అడవిపాలెంలో వృద్ధులను సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


పెనుగొండ: కొడమంచిలిలో నివాళులర్పిస్తున్న సర్పంచ్ సుంకర, మాల మహానాడు నాయకులు


పెనుగొండ : నివాళులర్పిస్తున్న సర్పంచ్ శ్యామలా సోనీ శాస్త్రి, నాయకులు


పెనుగొండ: సిద్ధాంతంలో గ్రామోత్సవం


పెనుమంట్ర: మార్టేరు సెంటర్‌లో కేకు కట్ చేస్తున్న జెడ్పీటీసీ గౌరీ సుభాషిణి, సర్పంచ్ మట్టాకుమారి

అంబేడ్కర్ స్మృతివనం జగన్ ఘనతే


పెనుమంట్ర: ఎస్ ఇల్లిందలపర్రులో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

పెనుమంట్ర: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి అన్నారు. మండలంలోని ఎస్ ఇల్లిందలపర్రులో వెంకటనారాయణరెడ్డి, మార్టేరు సెంటర్‌లో గౌరీ సుభాషిణిలు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ బాటను నేటితరం నేతలు స్ఫూర్తిదాయకమన్నారు. అంబేడ్కర్ స్మృతివనాన్ని రాష్ట్ర రాజధానిలో నిర్మించిన ఘనత మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని వివరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు వనుం సూర్యనారాయణ, మట్టా కుమారి రాము, ఉపసర్పంచ్ గొలుగూరి నాగిరెడ్డి, కర్రి వేణుబాబు, మాజీ సర్పంచ్ గంటా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన అవసరం


కరపత్రం విడుదల చేసిన సీఐ రజనీకుమార్, ఫైర్ ఆఫీసర్ జానకిరామ్

పాలకొల్లు సెంట్రల్: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీఐ కోలా రజనీకుమార్ అన్నారు. సోమవారం స్థానిక యడ్లబజారు సెంటర్‌లోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. అగ్నిమాపక సిబ్బంది విధి నిర్వహణల్లో సమయ స్ఫూర్తితో స్పందించడం వల్ల ఎన్నో ప్రమాదాలను అరికట్టగలుగుతున్నట్టు చెప్పారు. వారోత్సవాల వల్ల అగ్ని ప్రమాదాలపై ప్రజలు కూడా అవగాహన కల్పించుకోవాలని సూచించారు. సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వైవీ జానకిరామ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి గుర్తుగా ఏప్రిల్ 14 నుంచి వారం రోజులు పాటు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తొలుత మృతుల సంస్మరణార్థం పుష్పగుచ్ఛాలను ఉంచి నివాళులర్పించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక వాహనంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.

అంబేడ్కర్ మండపం ప్రారంభం

పెనుగొండ: మండలంలోని తామరాడలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు తన సొంత మొత్తం రూ.1,70,000తో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మండపాన్ని అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజు ప్రారంభించారు. అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. ఆయన అన్ని వర్గాలకూ ఆశాజ్యోతి అని కొనియాడారు. శ్రీరంగనాథరాజుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పాలపర్తి సుబ్రహ్మణ్యం, తోలేటి శ్రీను, గ్రామ సర్పంచ్ మాకినీడి కోట సత్యనారాయణ, కుసుమే రాంబాబు, పోతుమూడి రామచంద్రరావు, దంపనబోయిన బాబూరావు, పులిదిండి వెంకటేశ్వరరావు, పీతల వెంకటేశ్వరరావు, సాకా సుబ్రహ్మణ్యం, పలివెల శ్రీను, సంఘ సభ్యులు వి నరేష్, వి.రాధా కృష్ణ, ఎన్ శ్రీను పాల్గొన్నారు.


తామరాడలో అంబేడ్కర్ మండపాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

శివనామస్మరణతో రామలింగేశ్వర సన్నిధి

కాళ్ల: ఓం నమః శివాయ, హర.. హర.. మహాదేవ అంటూ కోపల్లె గ్రామం సోమవారం శివనామస్మరణతో మారుమోగింది. మండలంలోని కోపల్లె గ్రామంలో దశాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ భ్రమరాంబ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో నూతన ఆలయ నిర్మాణానికి దేవదాయ ధర్మదాయ శాఖ, గ్రామస్తులు పూనుకొని అత్యంత సుందరంగా దేవాలయాన్ని నిర్మించారు. ఈ ఆలయంలో విగ్రహాల పునఃప్రతిష్ట సందర్భంగా రెండు రోజుల నుంచి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహిస్తున్నారు.

పేదలకు ఆహార పొట్లాల పంపిణీ

అత్తిలి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి సందర్భంగా అత్తిలి పెదపేట యూత్ ఆధ్వర్యంలో 200 మంది పేదలకు ఆహార పొట్లాలను అందజేసారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు కొండే ప్రవీణ్‌కుమార్, పాలిమట్ల నవీన్, టి సుధీర్, వి మహేష్; ఎన్ రేవంత్, కె సునీల్, యు అఖిల్, ఎన్ ధరణి, చిన్ను తదితరులు పాల్గొన్నారు.

విశ్వాసమే సేవకునికి ఉత్తమ మార్గం

పెంటపాడు: యేసయ్యపై సంపూర్ణ విశ్వాసమే సేవకునికి నిజమైన ఉత్తమ మార్గమని యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (యుపీఎఫ్) అధ్యక్షుడు మల్లిపూడి జైబాబు పేర్కొన్నారు. సోమవారం గూడెం ఎల్ఎల్ఎం విమోచన మందిరంలో పెంటపాడు, గూడెం, నిడమర్రు, గణపవరం, ఉంగుటూరు పలు మండలాలకు చెందిన యుపీఎఫ్ సంఘ దైవసేవకులతో బల్లారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సేవకులు దేశ క్షేమం కోసం, సంఘ ఐక్యత కోసం, సేవకుల రక్షణ కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం బైబాబు సేవకులకు ప్రభు సంస్కారమైన బల్లారాధన అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న సేవకుల నుద్దేశించి జైబాబు మాట్లాడుతూ దేవునిపై విశ్వాసం ఉంచే ప్రతీవారు ఆధ్యాత్మిక నిత్యం జీవం పొందుతారన్నారు. సిలువ ధ్యానాలు, బల్లారాధనలో సేవకుల విందు కార్యక్రమాలు నిర్వహించారు. పలు మండలాల సేవకులు సుమారు 100 మంది హాజరయ్యారు.

తుది దశకు ఆలయ పునర్నిర్మాణం

● రూ.3.70 కోట్లతో పనులు
● మే 1న రామేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ


వెలగలేరులో పునర్నిర్మిస్తున్న శ్రీరామేశ్వరస్వామి ఆలయం

పెనుమంట్ర: పెనుమంట్ర మండలం వెలగలేరు గ్రామంలో స్టేట్‌హైవే పక్కన ఉన్న దేవదాయశాఖకు చెందిన పురాతన శ్రీపార్వతీ సమేత రామేశ్వరస్వామి ఆలయం పునర్నిర్మాణం దాదాపు పూర్తికావొచ్చింది. లో లెవల్‌లో ఉండి, శిథిలావస్థకు చేరిన ఈ ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్తుల కోరిక మేరకు 2023లో నాటి ఎమ్మెల్యే మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు కృషి, నాటి సీఎం జగన్ ఆదేశాలతో నాటి దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దేవదాయ శాఖ నుంచి రూ.కోటి మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేశారు. దీంతో 2023 డిసెంబర్ 6న అప్పటి ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు సమక్షంలో గ్రామానికి చెందిన తాడి ఫణికుమార్‌రెడ్డి, లక్ష్మి తులసీదేవి దంపతులు శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులు ప్రారంభించారు. గ్రామానికి చెందిన మరికొందరు దాతలు ముందుకురావడంతో అంచనా వ్యయాన్ని రూ.3.70 కోట్లకు పెంచి ప్రధాన ఆలయంతో పాటు సూర్య పంచాయతీన, సువర్చలా సహిత ఆంజనేయస్వామి, మేధా దక్షిణామూర్తి, ఉపాలయాలతో పాటు వ్యాఖ్యాన మండపంలో గణపతి మందిరం, రాజగోపురం, ధ్వజ స్తంభాల నిర్మాణం కూడా పూర్తిచేసి ఆలయం చుట్టు ప్రాకార నిర్మాణ పనులు చేస్తున్నారు. ఆలయ పునఃప్రతిష్ఠకు సన్నద్ధమవుతున్నారు.

పునఃప్రతిష్ఠకు సన్నాహాలు

వెలగలేరు గ్రామంలో పునఃనిర్మించిన శ్రీపార్వతీసమేత రామేశ్వరస్వామి ఆలయంలో మే 1న విగ్రహాల పునః ప్రతిష్ఠ చేయనున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు శాంతి హోమ పూజలు నిర్వహిస్తామని, మే 1న ఉదయం 7.22 గంటలకు శైవాంగ విధానంగా పునః ప్రతిష్ఠా కార్యక్రమాలు నిర్వహించి, ఆలయ ఆవరణలో భారీ అన్నసమారాధన ఏర్పాటుచేస్తామని పేర్కొన్నారు.

ఈనెల ఆఖరి వారంలో ప్రతిష్ఠ



ఈ నెల ఆఖరి వారంలో ఆలయ పునః ప్రతిష్ఠకు ఏర్పాట్లు చేస్తున్నాం. ముఖ్యంగా రాజకీయాలకు అతీతంగా గ్రామస్తుల సహకారంతో నిర్మాణ పనులు పూర్తిచేస్తున్నాం. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, కొట్టు సత్యనారాయణలకు, దేవదాయశాఖ అధికారులకు గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

– కొవ్వూరి పుత్రారెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు, వెలగలేరు.

పునర్నిర్మాణం జగనన్న ఘనతే



ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులు అడిగిన వెంటనే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిధులు మంజూరుకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, అందుకు కృషిచేసిన మాజీ మంత్రులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, కొట్టు సత్యనారాయణలకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతతో ఉన్నారు.

– కొవ్వూరు వేణుమాధవరెడ్డి, మాజీ డైరెక్టర్, రాష్ట్ర విద్య మౌలిక వసతుల కార్పొరేషన్, వెలగలేరు

గ్రామస్తుల సహకారం



ఆలయ పునః నిర్మాణానికి పునాది వేయగానే గ్రామానికి చెందిన అనేక మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. సహకారం అందించారు. అందుకు స్థానిక నాయకులు, దేవదాయశాఖ అధికారులు సహకారం మరువలేనిది.

– సత్తి నాగిరెడ్డి, ఆలయ పునః నిర్మాణ కమిటీ సభ్యుడు, వెలగలేరు